# రుణాల తిరుగు చెల్లింపులపై దృష్టి పెట్టాలి

## కలెక్టర్ రాం సుందర్‌రెడ్డి

- మండల స్థాయి సమావేశాలకు బ్యాంకు అధికారులు తప్పక హాజరుకావాలి
- వ్యవసాయ, అనుబంధ విద్యార్థులకు అగ్రి క్లినిక్, అగ్రి బిజినెస్ పథకం

**విశాలాంధ్ర-విజయనగరం:** బ్యాంకులనుండి రుణాలు అందజేయడం చేస్తూనే మరో వైపు ఇచ్చిన రుణాలను రికవరీ చేయించడం కూడా అధికారుల ప్రధాన కర్తవ్యమని జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందర్ రెడ్డి తెలిపారు. రుణాల రికవరీ సక్రమంగా ఉన్నపుడే బ్యాంకు ల పై రుణాల కోసం వత్తిడి తీసుకురాగలమని అన్నారు. రుణాలు తిరిగి చెల్లిస్తేనే మరల రుణాలను పొందగలమని లబ్దిదారులకు అవగాహన కలిగించాలని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పి.ఎం.ఈ.జి.పి, పి.ఎం విశ్వకర్మ , కౌలు రైతులకు రుణాలు, ముద్ర రుణాలు, స్టాండప్ ఇండియా, నాబార్డ్ రుణాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలకింద రుణాలను అందజేయడానికి బ్యాంకులు ఆసక్తిచూ పాలని, అప్పుడే పథకాలు విజయ వంతంగా నడుస్తాయన్నారు. అదేసమయంలో రుణాల రికవరీపై అధికారులు కూడా దృష్టి పెట్టాల న్నారు. మండల స్థాయి లో నిర్వహిస్తున్న బ్యాంకర్ల సమావేశానికి బ్రాంచ్ మేనేజర్లు తప్పని సరిగా హాజరు కావాలని, ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు జిల్లా స్థాయి సమావేశంలో సమాధానాలు దొరుకుతాయని తెలిపారు. నాబార్డ్ ద్వారా అమలవు తున్న అగ్రి క్లినిక్, అగ్రి బిజినెస్ సెంటర్ పథకం ద్వారా వ్యవసాయ బోధన పూర్తిచేసిన యువతకు "అగ్రి ప్రెన్యూరు ్లగా" మారే అవకాశాలు కల్పి స్తూ, రైతులకు ప్రొఫెషనల్ సలహాసేవలను అందించే విధంగా రూపొందించబడిందని కలెక్టర్ తెలిపారు. దీనిద్వారా రైతులకు సాంకేతిక సేవలు, సలహాలతో పాటు వ్యవసాయ ఆధారిత వ్యాపార అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా నడుస్తుందని, ఈ పథకంపై యువతకు అవగాహన కలిగించాలని కలెక్టర్ తెలిపారు. నాబార్డ్ డిడిఎం నాగార్జున మాట్లాడుతూ అగ్రి క్లినిక్, అగ్రిబిజినెస్ సెంటర్ పథకం కింద శిక్షణ సదుపాయం ఉందని, ఇందులో ఎంపికైన అభ్యర్థులకు 45 రోజుల ఉచిత రెసిడె న్షియల్ శిక్షణ అందజేయడం జరుగుతుందని ఇందులో వ్యవసాయ వ్యాపారం ప్రారంభించడానికి అవసరమైన సాంకేతిక, ఆర్థిక మేనేజ్ మెంట్ పరిజ్ఞానం అందిస్తారని తెలిపారు. వ్యక్తిగత లబ్ధిదారులకు గరిష్ఠంగా రూ. 20 లక్షల వరకు రుణం గుంపుగా (5 మంది వరకు) అయితే రూ. 100 లక్షల వరకు రుణం అందుబాటులో ఉంటుందని, రుణచెల్లింపు వ్యవధి 5-10 సంవత్స రాలు, గరిష్టంగా 2 సంవత్సరాల గ్రేస్ పీరియడ్ ఉంటుందని తెలిపారు. వ్యవసాయ మరియు సంబంధిత రంగాల్లో పట్టభద్రులు, పీజీ/డిప్లొమా హోల్డర్లు, హార్టికల్చర్, వెటర్నరీ, ఫారెస్ట్రీ, డైరీ, ఫిషరీస్, సెరికల్చర్ వంటి అంశాల విద్యార్థులు కూడా అర్హులని తెలిపారు. నేల ఆరోగ్యం, పంట సంరక్షణ, బీమా, మార్కెట్ ధరలు, జంతు ఆరోగ్య సలహాలు, పీడక నియంత్రణ వంటి సాంకేతిక సేవలు, రైతుల ఉత్పాదకత మరియు ఆదాయాన్ని పెంచడం ప్రధాన ఉద్దేశ్యంగా అగ్రి-క్లినిక్స్ సేవలు అందించడం జరుగుతుం దన్నారు. అగ్రి-బిజినెస్ సెంటర్స్ ద్వారా యంత్రాలు అద్దెకు ఇవ్వడం, వ్యవసాయ ఇన్పుట్ల విక్రయం, పోస్ట్-హార్వెస్ట్ మేనేజ్‌మెంట్, మార్కెట్ లింకేజెస్ స్వయం ఉపాధి గ్రామీణ యంత్రాంగాన్ని బలోపేతం చేయడం జరుగుతుందని నాబార్డ్ డి డి ఎం తెలిపారు. ఈ సమావేశం లో ఎల్.డి.ఎం మూర్తి , పలు బ్యాంక ల ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మెప్మా ద్వారా ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రేన్యుయర్ పేరుతో లైవ్లి హుడ్ సెల్ వారు ఈ కరపత్రాన్ని ముద్రించారు. ఇందులో మహిళలు సాధించిన పలు విజయగాథాలను పేర్కొన్నారు.

# ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో జరుగు బస్సు జాతా ను జయప్రదం చేయండి

## ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సుమన్

**విశాలాంధ్ర-బొబ్బిలి:** మతోన్మాద బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాల ను అవలంబిస్తూ పేద మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వ బుజ్జికిదూరం చేస్తున్నారని, ప్రభుత్వ వసతిగృహాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గిరిజన వసతిగృహాల్లో వైద్య సదుపాయాలు లేక అనేకమంది విద్యార్థులు మృత్యువాత పడుతున్నారని ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టడంలేదని అందుకు నిరసనగా, హక్కుల సాధనకై అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ నుంచి నవంబర్ 12 వరకు జరుగు బస్సు యాత్ర జయ ప్రదం చేయాలని కోరుతూ పలు కళాశాలలో గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సుమన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో ప్రభుత్వ విద్య అందని ద్రాక్షలా మారిపోయిందని జిల్లాలో ప్రధాన మండలాలు నియోజకవర్గ కేంద్రాల్లోనే ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నికల్ కళాశాల లేక పేద మధ్యతరగతి విద్యార్థుల ప్రైవేట్ కళాశాలలో చదువుకుని వేల రూపాయలు చెల్లిస్తున్నారని విజయనగరం కేంద్రంలో ఎన్నో పోరాటలు చేసి సాధించుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఇంతవరకు సొంత భవనం లేకపోవడం పాలకుల నిర్లక్ష్యదారునికి నిదర్శనమని ఆరోపించారు. బీసీ ఎస్సీ ఎస్టీ వసతిగృహాల్లో మెరుగైన సదుపాయాల లేక మౌలిక వస్తుల్లేక పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరంఅవుతూ గ్రామీణ ప్రాంతంలో నిరక్షరాస్యత పెరుగుతుందని అన్నారు. విద్యారంగం లో నెలకొన్న సమస్యలు అన్నింటి పైన విద్యార్థులను చైతన్య పరుస్తూ ఏఐఎస్‌ఎఫ్ బస్సుయాత్ర ఈనెల 23న బొబ్బిలి డివిజన్ బహిరంగ సభచేరు కుంటుందని విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ డివిజన్ కార్యదర్శి వి.శ్రావణ్ కుమార్ , సాయి రాకేష్ గణేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారా జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు సత్యనారాయణ ఎంపిక

**విశాలాంధ్ర-విజయనగరం రూరల్ :** నవంబర్ 14 నుండి హైద్రాబాద్ లో జరుగబోయే పారా జాతీయ స్థాయి స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ -2025 పోటీలకు జిల్లాకు చెందిన పారా స్విమ్మర్ జాగరాన సత్యనారాయణ ఎంపిక కావడం పట్ల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె. దయానంద్ హర్షం వ్యక్తం చేసారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల ఏలూరులో జరిగిన 7వ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో సత్యనారాయణతో బాటు ప్రియాంకదాస్, కెల్ల మౌనికలు జిల్లా నుండి పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో మెడల్స్ గెలుచుకున్నారని అయితే వీరిలో సత్యనారాయణ సీనియర్ విభాగానికి సంభందించి (ఎస్ 8) 50 మీటర్లు ఫ్రీ స్టైల్, 50 మీటర్లు బెస్ట్ స్ట్రోక్ పోటీల్లో జాతీయ కమిటీ నిబంధనల మేరకు కనీస అర్హత సాధించడంతో జాతీయ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలోనూ సత్తా చాటి జిల్లాకు పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. సత్యనారాయణకు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వి.రామస్వామి అభినందనలు తెలియజేసారు.

# తీగల తొలగింపు విశాలాంధ్ర వార్తకు స్పందన

**విశాలాంధ్ర-మెరకముడిదాం:** మండలంలో సోమలింగాపురం పంచా యతీ మధుర గ్రామం జి. మర్రివలస రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంభం పై తీగలు అల్లుకున్నాయి. దీనికి విశాలాంధ్రలో 'అల్లుకున్న నిర్లక్ష్యం' శీర్షికపై గురువారం ప్రచురితమైంది. దీంతో ఏ.ఈ,దివాకర్, ఎంపీడీవో భాస్కరరావు స్పందిస్తూ విద్యుత్ సిబ్బందిని అప్రమత్తం చేసి విద్యుత్ స్తంభం పై ఉన్న తీగలను తొలగించారు.

# బాణాసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి



**విశాలాంధ్ర-మెరకముడిదాం:** దీపావళి పండగ సందర్భంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా మందుగొండు సామాగ్రి బాణాసంచా, అమ్మకూడదని బుధ రాయవలస ఎస్సై జె.లోకేష్ కుమార్ తెలిపారు. అనుమాన వచ్చిన షాపుల్లో తనిఖీ కూడా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎక్కడైనా ప్రమాదకరమైన సంఘటనలు జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంతటి వారైనా ప్రభుత్వా అనుమతులు పొంది మందు గుండు సామాగ్రి విక్రయానికి అర్హులని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

# పంచరామాలు క్షేత్ర దర్శనం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్:** రానున్న కార్తీకమాసంలో పంచారామాల సందర్శన క్షేత్రాలుగా పేరుగాంచిన అమరావతి (అమరేశ్వరుడు), పాలకొల్లు (క్షీరరామలింగేశ్వరుడు), భీమవరం (సోమేశ్వ రుడు), ద్రాక్షారామం(భీమేశ్వరుడు), సామర్లకోట (కొమరలింగేశ్వరుడు) పుణ్యక్షేత్రాలను సందర్శించే విధంగా ప్రత్యేక బస్సులు యొక్క గోడపత్రికను ప్రజారవాణా అధికారిని జి.వరలక్ష్మి కాంప్లెక్స్ ఆవరణ ఆవిష్కరించారు.సూపర్‌లగ్జరీ, అల్ట్రాడీలక్స్, బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్తీక మాసంలో ప్రతి ఆదివారం అక్టోబర్ 26, నవంబర్ 02, 09,16 తేదీల్లో సాయంత్రం 4గంటలకు డిపో నుండి బయలుదేరి మంగళవారం వేకువజామున తిరిగి విజయనగరం చేరుకుని విధంగా బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సూపర్ లగ్జరీ రూ. 2000/- అల్ట్రాడీలక్స్కు1950/గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిక్కెట్లు కొరకు www.apsrtconline.in లాగిన్ అయి ఆన్లైన్ ద్వారా లేదా మీదగ్గరలో ఉన్న డిపోకి వెళ్ళి టిక్కెట్లను బుక్ చేసుకొనే సౌకర్యం కల్పించబడినది. వివరాలకు 7382924103 ,9440359596, 9959225620 సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు అసిస్టెంట్ మేనేజర్ సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి విజయనగరం జిల్లా ఫెన్సింగ్ క్రీడాకారుల ఎంపిక రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత

**విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్:** ఉమ్మడి విజయనగరం జిల్లా ఫెన్సింగ్ క్రీడాకారులు రాష్ట్రస్థాయి అండర్-14 (సబ్ జూనియర్) ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సెలక్షన్ ఈ నెల 17న స్థానిక విజయనగరం వి.జి. స్టేడియంలో ఘనంగా నిర్వహించబడింది.సైబర్, ఇప్పి, ఫాయిల్ విభాగాలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన ఈ క్రీడాకారులు అక్టోబర్ 18, 2025న తూర్పుగోదావరి జిల్లా కాకినాడలోని లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ లో జరగనున్న రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ ఎంపిక కార్యక్రమం జిల్లా ఫెన్సింగ్ హానరబుల్ ప్రెసిడెంట్ సుంకర సతీష్ కుమార్, సౌదామిని పి.డి., జిల్లా ప్రధాన శిక్షకుడు డి.వి. చారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సెలక్షన్‌కు ఎన్ఐఎస్ కోచ్ అప్పలరాజు రెఫరీగా వ్యవహరించారు. ఎంపికైన క్రీడాకారులు: పడగల కనిష్ (ఫాయిల్), ఎం.డి. షేక్ అహ్మద్ (ఫాయిల్), జె. శ్యాం శశాంక్ (ఫాయిల్), ఎస్.ఎం. జితేంద్ర (ఫాయిల్) తదితరులు పాల్గొన్నారు.

# లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం పై ప్రజలకు అవగాహన కల్పించండి

## మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

**విశాలాంధ్ర-బొబ్బిలి:** పట్టణం లో సచివాలయాలు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది మరియు టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ వారితో లేఅవుట్ రెగ్యులేషన్స్ స్కీంపై మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యముగా ఎల్ ఆర్ ఎస్ కు సంబంధించి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు,అనధికార లేఔట్ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా కొత్త అప్లికేషన్స్ వచ్చేలా ప్రయత్నం చేయాలని దానికోసం ప్రజలకు అవగాహన కల్పించే ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించారు. ప్రభుత్వం వారు జారీచేసిన ఎల్ ఆర్ ఎస్ స్కీము యొక్క ప్రాముఖ్యత ప్రతి ఒక్కరూ తెలుసుకొని, ఏడు శాతం ఫీజుతో అనధికార లేఔట్ లో తమ యొక్క ప్లాట్లను రేగులరైజ్ చేసుకోవలసినదిగా తెలియజేశారు. దీనిపై ప్రతి సచివాలయములో ఇప్పటివరకు ఎల్ఆర్ఎస్ లో ఆమోదం పొందిన లేఔట్ ల వివరాలు అందుబాటులో వుంచుతామని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో కూడా సదరు వివరములు ఫ్లేక్స్ రూపంలో ఏర్పాటు చేస్తామని, ఎల్ ఆర్ ఎస్ పై అవగాహన నిమిత్తం అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు టిపిఎస్ తెలియజేశారు. నిర్మాణ దశలో వున్న భవన నిర్మాణాల దగ్గర ఆమోదం పొందిన భవన నిర్మాణ అనుమతులను ఫ్లెక్సీ రూపములో పెట్టాలని ఆదేశించియున్నారు. నిర్మాణ అనుమతికి విరుద్ధముగా నిర్మించే భవనాలకు నోటీసులు జారీ చేసి కోర్టు కేసులు వేయవలసినదిగా ఆదేశించియున్నారు.వార్డు ప్రణాళికా కార్యదర్శులు ప్రతిరోజు తప్పక తమ వార్డులలో క్షేత్రస్థాయి పరిశీలన చేసి ప్రతి విషయం పై అధికారులకు తెలియజేసి తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు.

# లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన బాబ్జీకు స్వచ్ఛంధ సంస్థలు ఘన స్వాగతం

**విశాలాంధ్ర-విజయనగరం రూరల్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోక్ సత్తా అధ్యక్షునిగా రెండవ సారి ఎన్నికైన బీశెట్టి బాబ్జీకు విజయనగరం జిల్లా స్వచ్ఛంధ సంస్థలు,ప్రజా సంఘాల తరపున ఘన స్వాగతం పలికారు.శుక్రవారం ఉదయం స్థానిక రైల్వే స్టేషన్లో హైదరాబాద్ నుండి అనకాపల్లి చేరుకున్న ఆయనను విజయనగరం జిల్లా స్వచ్ఛంధ సంస్థల సమైఖ్య కన్వీనర్, ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం ఫౌండేషన్ ఏపి అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు,మాతృభూమి సేవాసంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.విజయనగరం జిల్లా పౌర వేదిక అధ్యక్షునిగా అనేక ప్రజా సంఘాల సహకారంతో సామాజిక సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వం చేత అనేక సమస్యలను పరిష్కరించడం,నిత్యం ప్రభుత్వ అధికారులతో ప్రజల సమస్యల పరిష్కారానికి మాట్లాడడమే కాకుండా వాటిని పరిష్కరించడమే కాకుండా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తే నిర్మొహమాటంగా,నిజాయితీగా ఆయా అంశాలపై పోరాటాలు చేస్తూ ప్రజలకు న్యాయం చేసే ఆయనను లోక్‌సత్తా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ రెండవ సారి కూడా రాష్ట్ర అధ్యక్షుడుగా ప్రతిపాదిం చడం అందరి ఆమోదంతో ఎన్నికవడం పట్ల ప్రజా సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు, మేధావులు తమ హర్షాన్ని వెలిబుచ్చుతూ అభినందించారు. అనంతరం నూకాంబిక అమ్మవారిని పౌర వేదిక బృందం తో దర్శించుకున్నారు, చైర్మన్ గొల్లబాబు సాదరంగా ఆహ్వానించారు,ఈ కార్యక్రమంలో జిల్లా పౌర వేదిక సభ్యులు తుమ్మగంటి రామ్మోహన్ రావు,అల్లంశెట్టి నాగభూషణరావు,బోర రమేష్, వెంకటేష్, మాతృభూమి సేవా సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు అలక రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పాటు ఇస్తాయి..

## ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

**విశాలాంధ్ర-లక్కవరపుకోట:** క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పాటును ఇస్తాయని, విద్యతో పటు క్రీడలపై కూడా ఆసక్తి చూపాలని ఎమ్మెల్యే కోళ్ల లలత కుమారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ఏపీ మోడల్ స్కూల్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17 క్రీడా పోటీల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలపై దృష్టి సారిస్తే మరిన్ని మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో తోడ్పడుతాయని ప్రతి ఒక్కరూ జీవితంలో విద్య, వ్యక్తిత్వం, క్రీడలు మనిషి జీవితానికి చాలా ముఖ్యమైనవని ఆమె తెలిపారు. శారీరక మానసిక దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత కొరకు క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు కరెడ్ల ఈశ్వర రావు, మాజీ ఎంపీటీసీ పిన్నింటి రమేష్, బిజెపి నాయకులు డి సూర్యారావు, ఇన్చార్జి ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దీపావళి పటాకుల విక్రయానికి అనుమతులు తప్పనిసరి

## అనుమతులు లేని విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటాం: ఎస్సై కె.సీతారాం

**విశాలాంధ్ర-మెంటాడ:** దీపావళి పండుగ సమీపిస్తున్న సందర్భంలో పటా కుల విక్రయం పై పోలీసులు కఠినంగా నిఘా పెట్టనున్నట్లు ఆంధ్ర పోలీసుస్టేషన్ ఎస్సై కె.సీతారాం తెలిపారు. పటాకులను విక్రయిం చదలచిన వారు తప్పనిసరిగా సంబంధిత విభాగం నుండి అనుమతులు పొందాలని ఆయన స్పష్టం చేశారు. లైసెన్స్ లేకుండా పటాకులను అమ్మే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సై సీతారాం మాట్లాడుతూ ం "ప్రజల భద్రత మా ప్రాధాన్యం. అనధికారికంగా పటాకులు విక్రయించడం, నిల్వ చేయడం, రవాణా చేయడంనేరం. ఎవరికైనా అనుమతులు లేకుండా విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం" అన్నారు.అలాగే పటాకులు అమ్మే దుకాణాలు అగ్ని ప్రమాద నియమావళిని ఖచ్చితంగా పాటించాల్సిందిగా సూచించారు. పటాకులు నిల్వ చేసే ప్రదేశంలో అగ్నిమాపక సిలిండర్లు, నీటి బకెట్లు, ఇసుక సంచులు ఉండాలి. ప్రజలు కూడా సురక్షితంగా పటాకులు కాల్చాలని, పిల్లలపై పెద్దలు పర్యవేక్షణ వహించాలని సూచించారు. దీపావళి సందర్భంగా ప్రజలు ఆనందంగా, సురక్షితంగా పండుగ జరుపుకోవాలని ఎస్సై సీతారాం విజ్ఞప్తి చేశారు.

# వికలాంగ ఉద్యోగిని చూసి చలించిపోయిన కలెక్టర్...

- ఉద్యోగుల నుండి గ్రీవెన్స్ స్వీకరించిన కలెక్టర్

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్:** ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న ఎంప్లాయిస్ గ్రీవెన్స్కు ఫిర్యాదులు ఇచ్చిన పలువురు సిబ్బంది కలెక్టర్ రాంసుందర్ రెడ్డి చొరవతో వారి సమస్యలు పరిష్కారం అవుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో జరిగిన ఒక సంఘటన అక్కడి వారి హృదయాలను హత్తుకుంది. గ్రీవెన్స్ లో అర్జీ పెడదామని తన తండ్రి సహాయంతో మూడు చక్రాల కుర్చీలో వస్తున్న ఎస్ కోటకు చెందిన విభిన్న ప్రతిభావంతురాలు (వికలాంగురాలు) కలెక్టరేట్ లోపల ఎదురు చూస్తోంది. అటుగా వచ్చిన కలెక్టర్ ఆమెను చూస్తూనే పలకరించి ఎమ్మా దేనికోసం వచ్చారు అని అడిగారు. అంగవైకల్యం తో ఉన్న ఆ యువతి తన బాధను కలెక్టర్ రాంసుందర్ రెడ్డి కి వివరించింది. తన సమస్య పట్ల మానవత్వంతో స్పందించిన కలెక్టర్ నీ సమస్యను ప్రభుత్వానికి పంపించి నీకు మేలు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎస్.కోట మండలానికి చెందిన తానవరపు రూపశ్రీ ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఎస్.జి.టి. (సెకండరీ గ్రేడ్ టీచర్)గా ఎంపికై కురుపాం మండలం కేటాయించబడిందని, పూర్తిగా వికలాంగురాలైన రూపశ్రీ దూరప్రాంతమైన కురుపాం మండలానికి వెళ్లడం శారీరక పరిస్థితుల దృష్ట్యా సాధ్యం కాదని తెలుసుకున్న కలెక్టర్... తన పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదించి తగిన చర్యలు తీసుకునేలా చూస్తానని భరోసా ఇచ్చారు. కలెక్టర్ ఆ సానుభూతి స్పందన రూపశ్రీ లో ఆత్మవిశ్వాసాన్ని నింపగా, అక్కడ ఉన్నవారందరి హృదయాలను తాకింది. సమస్యల పట్ల కలెక్టర్ మానవీయ దృష్టి, సానుభూతి పరిపాలనలో ఉన్న మానవతా విలువలకు నిదర్శనంగా నిలుస్తోందని అధికారులు, సిబ్బంది ప్రశంశించారు. అదలా ఉంటే శుక్రవారం నిర్వహించిన ఎంప్లాయిస్ గ్రీవెన్స్ లో 27 ఫిర్యాదులు అందాయి. గత నెలలో అందిన 40 ఫిర్యాదులలో అత్యధిక శాతం సమస్యలు పరిష్కారం అయినందున ఆయా ఫిర్యాదుదారులు కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ట్రెజరీ, డ్వామా, ఇపీడీసీఎల్, మెడికల్ విభాగాలకు చెందిన ఫిర్యాదులు వస్తున్నాయని ముఖ్యంగా ఎస్టాబ్లిష్మెంట్ సమస్యలు వస్తున్నందున ఆయా విభాగాల అధిపతులు సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. విభాగాధిపతి స్థాయిలో లేని సమస్యలు ఆయా శాఖల ప్రధాన అధికారికి నివేదించాలని సూచించారు. అవసరమైతే ఆయా శాఖల ప్రధాన అధికారులకు డి వో లెటర్ రాస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ ఎంప్లాయిస్ గ్రీవెన్స్ లో సంయుక్త కలెక్టర్ సేధు మాధవన్, డిఆర్ఓ ఎస్ శ్రీనివాసు మూర్తి, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ను ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి

**విశాలాంధ్ర-చీపురుపల్లి:** చీపురుపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి బూసి నాయుడు. బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి ఉమామహేశ్వరి లు మండల స్థాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ క్రీడలను ప్రారంభించారు. అండర్ 14 బాలికలు అండర్ 17 బాలికలు, అండర్ 17 బాలురకు వాలీబాల్ పోటీలను బాలికలకు కబడ్డీ కోకో, వాలీబాల్, చెస్, యోగ, బ్యాట్మింటన్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. ఈ క్రీడల్లో చీపురుపల్లి మండల పరిధిలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల నుండి క్రీడాకారులు పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి డివిజనల్ క్రీడా సమన్వయకర్త, మండల క్రీడా సమన్వయకర్త కె మురళీధర్ తో పాటు మండలంలో ఉన్న వ్యాయామ ఉపాధ్యాయులందరూ ఈ క్రీడలను విజయవంతంగా నిర్వహించారు.

# పత్రికా స్వేచ్ఛపై అనిచివేత చర్యలు మానుకోవాలి

## సాక్షిపై అక్రమ కేసులను నిరసిస్తూ కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నినాదాలు

### దాడులు ఆపకపోతే అసెంబ్లీ ముట్టడి: జర్నలిస్టుల హెచ్చరిక

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** నకిలీ మద్యం తయారీ పై వార్తలు ఇస్తున్న సాక్షి మీడియాని అడ్డుకోనడానికి కూటమి ప్రభుత్వం పోలీసులు ద్వారా చేస్తున్న కుట్రలు మానుకోవాలని విజయనగరం జర్నలిస్టులు హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గాంధీ విగ్రహం ఎదుట నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టుల పలువురు మాట్లాడుతూ ప్రజాపక్షంగా ఉన్న పత్రికల గొంతు నొక్కేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆరోపించారు. ప్రజాపక్షంగా ధర్మాన్ని పాటిస్తూ, వృత్తి నిబద్దతను కొనసాగిస్తున్న సాక్షిమీద ప్రభుత్వం కక్ష కట్టడం అప్రజాస్వామికమనని ఎద్దేవా చేశారు. వార్తలు సహేతుకంగా లేవని భావించినప్పుడు వివిధ వేదికల ద్వారా వాటిని ఖండించడం సర్వసాధారణం. అటువంటి ప్రజాస్వామ్య పద్దతులను పక్కన పెట్టి అక్రమ కేసులు పెట్టి వేదింపులకి దిగడం భావ ప్రకటనా స్వేచ్ఛను కాలరాయడమే అవుతుందని ఆరోపించారు. అందువలన రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల నిరసన కార్యక్రమానికి ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ మద్దతు తెలిపింది. సాక్షి బ్యూరో చీఫ్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పీవీ శివప్రసాద్, జిల్లా అధ్యక్షుడు మహాపాత్ర, సీనియర్ జర్నలిస్టులు పంచాది అప్పారావు, విఎంఎల్ లక్ష్మణరావు, నార్ల మహంతి సన్యాసిరావు, మరుపల్లి ప్రతాప్ కుమార్, ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు వెంకట్, బాబా, విజయలక్ష్మి, చిన్న పత్రికల ఎడిటర్స్ సంఘం అధ్యక్షుడు కొల్లూరి శర్మ, సముద్రాల నాగరాజు, రవికుమార్, రాజేష్ , సునీత రెడ్డి వివిధ పత్రికల జర్నలిస్టులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సాక్షి దినపత్రిక పై కూటమి ప్రభుత్వం పోలీసులు కక్ష సాధింపు చర్యలపై

## చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు వినతి



**విశాలాంధ్ర-బొబ్బిలి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గత కొన్ని రోజులుగా సాక్షి దినపత్రిక ప్రధాన కార్యాల యం వద్ద పోలీసులు హల్చల్ చేస్తూ పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారని, సాక్షి మీడియాపై కూటమి ప్రభుత్వం నేతృత్వంలో పోలీసులు కక్ష సాధింపుగా వ్యవహరించడం దారుణమని జర్నలిస్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు. సాక్షి మీడియాపై పోలీసులు వ్యవహ రిస్తున్న తీరు పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించడాన్ని నిరసిస్తూ బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారి జెవివి ఎస్ రామమోహనరావుకు బొబ్బిలి ప్రెస్‌క్లబ్ సభ్యులు, ఇతర జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు.

# బాణా సంచా చిల్లర దుకాణాలకు అనుమతించం

## నగర పాలక కమిషనర్ పల్లి నల్లనయ్య

**విశాలాంధ్ర-విజయనగరం:** నగరంలో బాణాసంచా చిల్లర వ్యాపారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. చిన్న చిన్న బడ్డీలు, తోపుడుబండ్లపై బాణాసంచా అమ్మకాలను చేపట్టకుండా నియంత్రించాలని ప్రణాళిక మరియు పారిశుధ్య సిబ్బందికి ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో కేఎల్ పురం ప్రాంతంలో అనుమతులు పొందిన పరిమిత దుకాణదారులు మాత్రమే బాణాసంచా విక్రయాలు చేపడతారని, అనుమతి లేని విక్రయాలను నియంత్రించాలని చెప్పారు. న్యూపూర్నా, మార్కెట్, ఇతర ప్రాంతాలలో గతంలో మాదిరిగా తోపుడుబండ్లు, బడ్డీలపై బాణాసంచా చిల్లర అమ్మకాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. ఇందు నిమిత్తం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి , అసిస్టెంట్ సిటీ ప్లానర్లు హరిబాబు, ర వ ం ణ మ ం ూ ర్తి పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-విజయనగరం: స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పిలుపునిచ్చారు. మూడవ శనివారం ఉదయం 8.00 గంటలకు స్థానిక ఎస్బిఐ సెంటర్, గాంధీ విగ్రహం వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదే ప్రాంతంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రాధాన్యత తెలిపే విధంగా ప్రతిజ్ఞ మరియు ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పారిశుధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం చేపట్టనున్నామని తెలిపారు. కావున ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నగర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# సంక్షేమ వసతిగృహాలు మెరుగుపడాలి

### వార్డెన్లు మరింత బాధ్యతాయుతంగా పనిచేయండి
### కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: సంక్షేమ వసతిగృహాలు, గురుకుల పాఠశాలలు మెరుగు పర్చాలని, అన్నిరకాల వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి కోరారు. సంక్షేమాధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. పరిశుభ్ర వాతావరణం, సురక్షిత త్రాగునీరు, మెనూ ప్రకారం రుచికరమైన ఆహార పదార్థాలు, కనీస వసతులతోపాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేవిధంగా విద్యను అందించాలని సూచించారు. ప్రతీఒక్కరూ శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని కోరారు. సాంఘిక సంక్షేమం, బిసి సంక్షేమం, సాంఘిక సంక్షేమ గురుకులాలు, గిరిజన సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం, స్త్రీశిశు సంక్షేమం, కస్తూరిభా గాంధీ విద్యాలయాలు తదితర శాఖల ఉన్నతాధికారులు, వసతిగృహాల సంక్షేమాధికారులతో కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వసతిగృహాల సంఖ్య, విద్యార్థులు, హాస్టళ్ల పరిస్థితులు, సమస్యలు, కావాల్సిన వసతులపై శాఖలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టళ్లలో శుభ్రత, పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. చక్కని ఆహారాన్ని అందించడం, చదువు చెప్పించడంతోపాటు, వారికి కెరీర్ కౌన్సిలింగ్ నిర్వహించి, మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. హాస్టల్ విద్యార్థులకు ఎటువంటి ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తినా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారికి ఆరోగ్య తనిఖీలను ఎప్పటికప్పుడు నిర్వహించాలని చెప్పారు. హాస్టళ్లలో వసతులను మెరుగపర్చాలని, నిధులకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడంతోపాటు, స్థానికంగా దాతలు, బ్యాంకులు, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల సహకారంతో ఆర్ఓ ప్లాంట్లు, ఫ్యాన్లు, ఇతర చిన్నచిన్న వసతులను సమకూర్చాలని సూచించారు. మరుగుదొడ్లు లేనిచోట్ల స్వచ్ఛభారత్ మిషన్ కి ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఉత్తీర్ణతా శాతం పెంచాలని ఆదేశించారు. సరుకులను వృధా చేయవద్దని, ఏ నెలకి ఎంత అవసరమైతే అంతే తీసుకోవాలని స్పష్టం చేశారు. శిశు గృహ, బాల సదన్‌లు, చిన్నపిల్లల హాస్టళ్లపై మరింత శ్రద్ధ చూపించాలన్నారు. అనాథపిల్లలపట్ల ఆప్యాయత, అనురాగం ప్రదర్శించాలన్నారు. సంక్షేమ వసతిగృహాలు, చిల్డ్రన్ హోమ్స్, అంగన్‌వాడీ కేంద్రాలను త్వరలో జిల్లా వ్యాప్తంగా తనిఖీ చేస్తామని కలెక్టర్ ప్రకటించారు. ఈ సమావేశంలో బాలల సంరక్షణ కమిటి జిల్లా ఛైర్‌పర్సన్ హిమబిందు, డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, సాంఘిక సంక్షేమశాఖ డిడి వెంకటేశ్వర్రావు, డిబిసిడబ్ల్యూఓ జ్యోతిశ్రీ, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి ఆశయ్య, ఐసిడిఎస్ పిడి టి.విమల, డిఈఓ మాణిక్యంనాయుడు, సమగ్రశిక్ష పిఓ డాక్టర్ రామారావు, గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ

విశాలాంధ్ర - చీపురుపల్లి: చీపురుపల్లికి చెందిన అగస్త్య మూడవ పుట్టినరోజు సందర్భంగా వారిని అక్క ఆద్య తమ్ముళ్లు ఆది, అనంత్ వారు ఆర్థిక సహకారంతో చీపురుపల్లి గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్లో 52 మందికి అన్న ప్రసాద్ వితరణ శుక్రవారం నాడు అందజేయడం జరిగినది. ఈ మధ్యనే 96 వసంతాలు పూర్తి చేసుకున్న వయోవృద్ధులు సిరియాల సన్యాస అప్పలనాయుడు

ఆశీర్వచనంలతో వారు చేతుల మీదుగా పంపకం జరిగినది. చీపురుపల్లి కి చెందిన మానవీహిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుపుతున్న ఉచిత అన్నదాన పంపిణీ కార్యక్రమం నేటికి 700 రోజులు పూర్తి చేసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్నెంట్ సుధీర్, చీపురుపల్లి లైన్స్‌క్లబ్ ప్రెసిడెంట్, సన్యాసిరావు, తంగుడు రామకృష్ణ, వి వి నారాయణ మూర్తి, కృష్ణమూర్తి, మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బి వి గోవింద రాజులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎం.రావివలసలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండల స్థాయిలో 29 పంచాయతీల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 9 గంటలకు ఎం.రావివలస గ్రామంలో చెట్లు నాటడంతో పాటు స్వచ్ఛమైన గాలి థీమ్‌పై అవగాహన కల్పించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి జి.భాస్కరరావు తెలిపారు. అనంతరం ర్యాలీ ప్రతిజ్ఞ మానవహారం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మోటారు మెకానిక్‌లు పోలీసులకు సహకరించాలి

### పట్టణ సీఐ సతీష్ కుమార్

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ పరిధిలో గల మొటారు వాహనాల మెకానిక్ యాజమానులు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సూచించిన సమాచారం అందించి పోలీసులకు సహకారాలు అందించాలని పట్టణ సీఐ కే సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో పట్టణ సీఐ సతీష్ కుమార్ అధ్యక్షతన అధ్యక్షతన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ యొక్క ఆదేశాలు

మేరకు పట్టణంలో అన్ని మొటారు మెకానిక్ షాప్ ల యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ కే సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన వాహనాలు రిపేర్ కు వస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కి తెలియపరచాలని , దొంగిలించిన లేదా అనుమానిత వాహనాలు సమాచారం పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని, నెంబర్ ప్లేట్స్ లేని వెహికల్స్, సైలెన్సర్ సరిగా లేని వాహనాలు గురించి సమాచారం తెలియపరచాలని, మెకానిక్ షాపులు దగ్గర ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని తెలియజేశారు.

## అసంపూర్ణంగా పాఠశాల భవనం

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన ప్రకటనలకే పరిమితం తప్ప ఆచరణల్లో సాధ్యం కావడం లేదన్న విమర్శలు

వస్తున్నాయి. ఏటా విద్యాభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించినప్పటికీ నేటికీ అనేక పాఠశాలలు కనీస సౌకర్యాలకు ఆమడ దూరంలో ఉన్నవి. అందులో భాగంగానే రామయ్య వలస పంచాయితీ మధుర గ్రామ పాండ్రంకి పేటలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుమారుగా 15 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. పాఠశాల భవనం నాడు- నేడు సేజ్ -2 క్రింద మంజూరు చేసి నిర్మించారు. భవన నిర్మాణం ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్న నేటికీ పనులు పూర్తి అయిన దాఖలాలు లేవు, భవనానికి ప్లాస్టింగ్, గచ్చులు చేయు లేదు సరి కదా కనీసం విద్యుత్ సౌకర్యం కూడా కరువయ్యింది. పనులు పూర్తికాని భవనములో 1 నుండి 5వ తరగతి వరకు తరగతుల నిర్వహిస్తున్నారు. గతంలో భవనము లేని కారణంగా ఆంజనేయ స్వామి గుడిలో తరగతులు నిర్వహించే దుస్థితి ఏర్పడింది. భవన నిర్మాణ పనులు మధ్యలో నిలచిపోయి సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం గాని అధికారులు గానీ పట్టించుకోకపోవడంతో స్థానికుల నుండి తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అసంపూర్తిగా మధ్యలో నిలిచిపోయిన పాండ్రంకి పేట పాఠశాల భవనమును పూర్తి చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థి తల్లిదండ్రులు గ్రామస్తులు, పలువురు కోరుతున్నారు.

# ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే క్యాన్సర్ నియంత్రణ

### జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో ప్రజలకు బ్రెస్ట్ కేన్సర్ పట్ల అవగాహన కల్పించేందుకు మహేంద్ర ఆసుపత్రి, మహాత్మా గాంధీ కేన్సర్ ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - కేన్సర్ను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే, చికిత్సను అందించి, స్వస్థత పొందవచ్చునన్నారు. ఇందుకు ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో అవగాహన అవసరమన్నారు. కేన్సర్ రాకుండా ఆరోగ్యంను కాపాడుకొనేందుకు ప్రతీ ఒక్కరూ ప్రతీ రోజూ కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలన్నారు. బ్రెస్ట్ కేన్సర్ పట్ల మహిళల్లో అవగాహన కల్పించేందుకు మహేంద్ర మరియు మహాత్మా గాంధీ ఆసుపత్రి యాజమాన్యాలు ర్యాలీని నిర్వహించడం అభినందనీయమన్నారు. కేన్సర్ వచ్చిన తరువాత చికిత్సను అందించేకంటేరాకుండా ఆహారంలో మార్పులు చేసుకోవాలన్నారు. పోలీసుశాఖలో కూడా మహిళా ఉద్యోగులు పని చేస్తున్నారని, వారికి కేన్సర్ స్క్రీనింగు పరీక్షలు నిర్వహించేందుకు ఆసుపత్రి యాజమాన్యాలు చొరవ చూపాలన్నారు. విజయనగరంను కేన్సర్ ఫ్రీ జిల్లాగాను, ఆరోగ్య నగరంగా మార్చేందుకు ప్రతీ ఒక్కరూ ఈ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వామ్యులు కావాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు. రోటరీ క్లబ్ గవర్నర్ డా. ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ ఐదుగురిలో ఒకరు కేన్సర్

బారినపడుతున్నట్లుగా ప్రభుత్వ నివేదికలు తెలుపుతున్నాయన్నారు. దీనిబట్టి కేన్సర్ తీవ్రతను ప్రజలు గుర్తించాలని, ఆరోగ్య అలవాట్లులో మార్పులు చేసుకోవాలన్నారు. అనంతరం, బాలాజీ జంక్షన్ నుండి కోట జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా ఎస్పీ ఎ.అర్.దామోదర్జెండా ఊపి ప్రారంభించగా, యువత, ప్రజలు, మహేంద్ర ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, బాలాజీ వాకింగ్ క్లబ్ మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మహేంద్ర ఆసుపత్రి వైద్యులు డా.మహేంద్ర గిరి, రోటరీ గవర్నరు డా.ఎం.వెంకటేశ్వరరావు, కేన్సర్ స్పెషలిస్టు డా.మురళీకృష్ణ వూన, వన్ టౌన్ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ట్రాఫిక్ సీఐ సూరినాయుడు మరియు ఇతర అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## దళిత బహుజన శ్రామిక యూనియన్ నేత చిట్టిబాబుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో దోహాలో నవంబర్ మొదటి వారంలో జరుగనున్న అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబుకు అవకాశం లభించటం ముదావహమని తెలుగు భాషా పరిరక్షణ సమితి

అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజి పేర్కొన్నారు . శుక్రవారం తెలుగు భాషా పరిరక్షణ సమితి సమితి ఆధ్వర్యంలో గురజాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన అభినందన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ బాలల కోసం ,మహిళల కోసం ,దళితుల హక్కుల కోసం అనునిత్యం పోరాడే చిట్టిబాబు ఇంతింతై వటుడింతై ఎదిగారని అభివర్ణించారు. చిట్టిబాబు మాట్లాడుతూ తనకు అరుదైన అవకాశం లభించినందుకు గర్వపడుతున్నానని దానిని సద్వినియోగం చేసుకుంటానని పేర్కొన్నారు. ఈ అభినందన సభలో వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ముళ్ళపూడి సుభద్రాదేవి, మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల ప్రాచార్యులు డాక్టర్ జనార్దన్ నాయుడు ,రచయిత డాక్టర్ జక్కు రామకృష్ణ, గురజాడ ఇందిర,వెంకటేశ్వర ప్రసాద్ దంపతులు, ప్రముఖ న్యాయవాది దాసరి పద్మ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బెంచ్ సభ్యులు సురగాల చిట్టిబాబు, డొమెస్టిక్ వర్కర్స్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ కోరుకొండ వరలక్ష్మి, దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా కార్యదర్శి ఎంపీ రాజు, గీతాంజలి శ్రీనివాస్ , రచయిత కాగుపాటి నారాయణమూర్తి ,బొంగ భానుమూర్తి,వై పోలయ్య, యు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.25 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఉచిత బస్సు ప్రయాణం వలన నష్టపోతున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లకు .25,000 వేలు ఇవ్వాలని. జీవో నెంబర్ 21, అచ్చుతాపురం ప్రవేట్ ఫిట్నెస్ సెంటర్ రద్దు చేయాలని,డ్రైవర్సు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ శు క్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షులు

కే.సురేష్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కే.సుబ్బారావమ్మ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రీ శక్తి ఫ్రీ బస్సు పథకం వలన 60% పైగా ఆటో, మ్యాజిక్ డ్రైవర్స్ ఆదాయం కోల్పోవడం జరిగిందన్నారు. వాహనమిత్ర సహాయం 25,000 వేలు పెంచాలని కార్మిక సంఘాల ఆందోళనలు, అభ్యర్థనలను పట్టించుకోకుండా డ్రైవర్స్ కు కూటమి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి డ్రైవర్ 25,000 ఇవ్వాలని ఆటో, టాటా మ్యాజిక్, ట్రాన్స్పోర్ట్ రంగంపై పెనాల్టీలు, ఈ చలానాలు పెంచుతూ ఇచ్చిన జీవో నెంబర్ 21రద్దు చేయాలన్నారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులందరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గత ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. జిల్లాలో ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్స్ 30 వేల మందికి పైగా ఉన్నారని. వీరిలో 15,978 మందికి మాత్రమే వాహన మిత్ర అమలు జరిగిందన్నారు. వెంటనే వీరికి ప్రభుత్వం న్యాయం చేసేందుకు ప్రయత్నం చేయాలన్నారుఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి టివి రమణ,జిల్లా కోశాధికారి ఏ.జగన్మోహన్, జిల్లా కార్యదర్శి బి.సూర్యనారాయణ ఆటో యూనియన్ నాయకులు పైడిరాజు, శ్రీను,కూర్మారావు, సత్యనారాయణ,సతీష్, ఎర్నాయుడు,తదితరులు పాల్గొన్నారు..

## మండల స్థాయి క్రీడలు ప్రారంభం

విశాలాంధ్ర - మెంటాడ: మెంటాడ మండలం ఆంధ్ర హైస్కూల్‌లో శుక్రవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను యం.పి.పి రెడ్డి సన్యాసి నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి జి.కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా యం.పి.పి రెడ్డి సన్యాసి నాయుడు మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని

పేర్కొన్నారు. మండల స్థాయి క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులు జిల్లా స్థాయిలో కూడా రాణించాలని

ఆకాంక్షించారు. మండలంలోని 11 పాఠశాలలకు చెందిన బాలబాలికలు వివిధ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు, మెంటాడ పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లె ముసలి, నాయుడు, డిప్యూటీ డిఇఓ కె.మోహన్‌రావు, యం.పి.డి.ఓ భానుమూర్తి, యం.ఇ.ఓ (2) శివాజీ వర్మ, టీడీపీ నాయకులు పడాల గంగులు, వైసీపీ నాయకులు రత్నాకర్ నాయుడు, కుంచ తిరుపతి, పి.టి. ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీఎం స్వనిధి రుణాలు మంజూరు

విశాలాంధ్ర - విజయనగరం: పీఎం స్వనిధి రుణాలు హెచ్చు స్థాయిలో మంజూరయ్యే విధంగా కృషి చేయాలని కమ్యూనిటీ ఆర్గనైజర్లు,రిసోర్స్ పర్సన్ లకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య సూచించారు. శుక్రవారం కార్యాలయంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో పీఎం స్వనిధి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ గత ఏడాది పిఎం స్వనిధి అమలులో రాష్ట్రంలో విజయనగరం నగరపాలక సంస్థ అవార్డును సాధించడం అభినందనీయమన్నారు. అదే స్ఫూర్తితో ఈసారి కూడా మరింతగా కృషి చేసి

లబ్ధిదారులు ఎక్కువగా లబ్ధి పొందే విధంగా చూడాలన్నారు. పీఎం స్వనిధి 2.0 విధానంలో ఈసారి రుణాలను పెంచడం జరిగిందన్నారు. 15,25,50 వేల వరకు రుణ మంజూరు మొత్తాలను పెంచడం జరిగిందన్నారు. బ్యాంకులకు, లబ్ధిదారులకు అనుసంధానకర్తలుగా వ్యవహరించి పథకం శత శాతం విజయవంతమయ్యేలా సహకరించాలని అన్నారు. రుణాలు తిరిగి చెల్లించే వారిని ముందుగానే గుర్తించి అట్టివారికి మాత్రమే రుణాలు మంజూరయ్యే విధంగా చూడాలన్నారు. వీధివిక్రయదారులకు పీఎం స్వనిధి అనేది గొప్ప వరం లాంటిదని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా పిడి చిట్టి రాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, టివిఆర్ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం నివారణకు సురక్ష మొబైలు యాప్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన మద్యం విక్రయించబడేలా ఏపీ ఎక్సైజ్ సురక్ష మొబైలు యాప్ ను ప్రవేశ పెట్టిందని. వై.శ్రీనివాస చౌదరి, డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్, విజయనగరం బి.శ్రీనాధుడు, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ జిల్లా అధికారి, శుక్రవారం ఎక్సైజ్ కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ కమిషనర్, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, విజయవాడ వారి ఆదేశాల మేరకు విజయనగరం జిల్లా మరియు పార్వతీపురం మన్యం జిల్లా వారి ఆధ్వర్యం లో నకిలీ మద్యం పై

విజయనగరం జిల్లా లో గల(169) మద్యం షాప్ లలో (20) బార్ లలో, పార్వతీపురం మన్యం జిల్లాలో గల (56) మద్యం షాప్ లలో మరియు (06) బార్ లలో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖిలలో డివిజన్ లో ఎక్కడ నకిలీ మద్యం దాఖలాలు కనిపించలేదన్నారు.

## ఫెస్టివ్ ప్యాక్‌లను విడుదల చేసిన బకార్డి ఇండియా

విశాలాంధ్ర - విజయనగరం: బకార్డి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన లెగసీ ప్రీమియం ఇండియన్ విస్కీ, ఈ సీజన్ కోసం తన లిమిటెడ్ ఎడిషన్ పండుగ ప్యాక్‌లను ఆవిష్కరించింది. భారతదేశంలోని శక్తి వంతమైన వైవిధ్యాన్ని సంగ్రహించడానికి రూపొందించబడిన ప్రతి ప్యాక్, విభిన్న రాష్ట్రం నుండి ప్రేరణ పొందుతుంది. అద్భుతమైన, వినూత్న ప్యాకేజింగ్ ద్వారా ప్రాంతీయ కళారూపాలు, సాంస్కృతిక కథలను వేడుక చేస్తుంది. మధ్యప్రదేశ్‌లోని చందేరి నేత నుండి రాజస్థాన్‌లోని పిచ్‌వై, సూక్ష్మ చిత్రాల వరకు, ఈ కలెక్షన్ భారతదేశ గొప్ప కళాత్మక వారసత్వానికి నివాళి అర్పిస్తుంది, పండుగ సీజన్ స్ఫూర్తితో సంప్రదాయాన్ని మిళితం చేస్తుంది. బకార్డి ఇండియా డొమెస్టిక్ డార్క్ స్పిరిట్స్ సీనియర్ బ్రాండ్ లీడ్ శ్రీకాంత దాష్ మాట్లాడుతూ, "లెగసీ విస్కీతో, మేం భారతదేశ ప్రీమియం విస్కీ ల్యాండ్‌స్కేప్‌ను పునర్నిర్వచిస్తున్నాం. భారతీయ, స్కాటిష్ మాల్ట్ లను ఎంపిక చేసిన భారతీయ ధాన్యాలతో కలిపి స్వదేశీ మిశ్రమాన్ని సృష్టిస్తున్నాం. ఇటీవల ప్రపంచ ప్రశంస లతో గుర్తింపు పొందిన లెగసీ భారతదేశ అభిరుచి, హస్తకళలను ప్రతిబింబిస్తుంది, వేడుక స్ఫూర్తిని ప్రతిబింబి స్తుంది. వివిధ రాష్ట్రాల కథల నుండి ప్రేరణ పొందిన మా లిమిటెడ్-ఎడిషన్ ప్యాక్‌లతో మేం దేశ గొప్ప సాంస్కృ తిక వారసత్వాన్ని వేడుక చేస్తున్నాం. లిమిటెడ్ ఎడిషన్ ఫెస్టివల్ ప్యాక్‌లు ఒడిశా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హరియాణా, ఉత్తరాఖండ్, చండీగఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా అందుబాటులో ఉంటాయన్నారు.

## పేద విద్యార్థులు డాక్టర్లు కాకూడదా..: వైసీపీ

విశాలాంధ్ర - చీపురుపల్లి: పేద విద్యార్థులు మెడిసన్ చదువుకొని డాక్టర్లుగా కాకూడదా అని చీపురుపల్లి లని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్తకంఠంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు చీపురుపల్లి మండలంలోని గ్రామాల వారీగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకముగా గ్రామాల వారీగా శుక్రవారం నాడు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి మండలం అలజంగి పంచాయతీ, పత్తికాయవలస పంచాయతీలో జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండలం వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, యుత్ అధ్యక్షులు బెల్లాన వంశీ, పాల్గొన్నారు. రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కాలేజీలు ప్రైవేటీ కరణ వలన జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ ధన్నాన జనార్దన,,సర్పంచ్ రఘుమండ త్రినాథ,రేవల్ల సత్తిబాబు,గవిడి సురేష్, రవి శంకర్,రాము, పనస వినాయక్,వెంకీ,రాంకీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పన్ను తగ్గింపుపై అవగాహన సమాజానికి మేలు

### జిల్లా న్యాయ సేవ కార్యదర్శి డా. ఎ.కృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర,విజయనగరం,కంటోన్మెంట్: జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి డా. ఎ.కృష్ణ ప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జి, శు క్రవారం స్థానిక ప్రభుత్వ సంగీత కళాశాల లో నిర్వహిస్తున్న

ఎగ్జిబిషన్ కంసేల్స్ ను సందర్శించి తిలకించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్ను తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించడం సమాజానికి మేలు అని పేర్కొన్నారు. ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించడం, చట్ట పరమైన హక్కులు, వినియోగదారుల హక్కులు,,ప్రభుత్వ సంక్షేమ పథకాలపై స్పష్టత, కల్పించడం అత్యంత అవసరమన్నారు. ఎగ్జిబిషన్ కం సేల్స్ ద్వారా పన్ను పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి మేలుచేసే చర్య అని ప్రశంసించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించడంపై వివరాలు తెలియజేశారు.ఈ సందర్భన లో జీఎస్టి జాయింట్ కమిషనర్ నిర్మల జ్యోతి, సంగీత కళాశాల ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్ టెస్టు మెటీరియల్ బుక్‌లెట్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గరివిడి : గోదావరి దేవి షరాఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మెటీరియల్ బుక్‌లెట్ ఆవిష్కరించారు. ఈ బుక్లెట్‌ను ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎం.ఎల్.సి. కె.ఎస్. లక్ష్మణరావు ప్రేరణతో రూపొందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథులుగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎం.వి.ఎస్. వెంకటరావు, సాహితీ స్రవంతి అధ్యక్షులు చీకటి దివాకర్, శ్రీరామ్ విద్యాపీఠ్ కరస్పాండెంట్ బలిజేపల్లి రవి, మండల విద్యాశాఖ అధికారులు పి.రామారావు, డి.అప్పన్న, యూటీఎఫ్ నాయకులు డి.రాము పాల్గొన్నారు. జనవిజ్ఞాన వేదిక, యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎ.సత్య శ్రీనివాసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఎం.రఘునాథరాజు, ఎం.అప్పలనాయుడు, జి.పద్మావతి, బంగార్రాజు, జె.వి.వి. నాయకులు ఎం.సుశీల, వి.మోహనరావు, దప్పు శ్రీను, పలు పాఠశాలల

ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పరీక్షలో విద్యార్థులు అధిక మార్కులు సాధించేందుకు ఈ బుక్లెట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గరివిడి, చీపురుపల్లి, మెరకముడిదాం మండలాల్లోని సుమారు 35 పాఠశాలలకు, యూపీ స్కూల్స్‌కు ఉచితంగా 300 పుస్తకాలను జనవిజ్ఞాన వేదిక మరియు యూటీఎఫ్ సంయుక్తంగా పంపిణీ చేశారు.

## గంజాయి కేసులో నిందితుడికి 3 సంవత్సరాలు జైలు 10,000 జరిమానా

### విజయనగరం ఎస్పీ ఆర్.దామోదర్

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** జిల్లా 1వ పట్టణ పోలీసు స్టేషన్ 2022 లో నమోదైన గంజాయి కేసులో అస్సాం రాష్ట్రానికి చెందిన నిందితుడు (ఎ1) ఆకాష్ ఖూడా (22 సం.లు)కు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ,రూ. 10,000 జరిమానా విధిస్తూ విజయనగరం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎం.మీనాదేవి అక్టోబర్ 17న తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ తెలిపారు. పట్టణం లో రైల్వే స్టేషన్ సమీపంలో 2022లో ఒక లాడ్జిలో ముగ్గురు వ్యక్తులు మూడు బ్యాగులతో అనుమానా స్పదంగా ఉన్నట్లుగా విజయనగరం 1వ పట్టణ పోలీసులకు రాబడిన ఖచ్చితమైనసమాచారంతో పోలీసులు లాడ్జి వద్దకు చేరుకొని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని బ్యాగులను తనిఖీ చేసి, వారి వద్ద నుండి 4.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై 1వ పట్టణ పోలీసు స్టేషన్ ఎస్ఐ బి.రామగణేష్ కేసు నమోదు చేయగా, అప్పటి 1వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ బి. వెంకటరావు దర్యాప్తు చేపట్టి, నిందితులను అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రాలను దాఖలు చేసారు. కోర్టు విచారణలో నిందితుడు (ఎ1) ఆకాష్ ఖూడా (22 సం.లు)పై నేరారోపణలు రుజువు కావడంతో నిందితుడికి విజయనగరం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎం.మీనాదేవి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 10,000 జరిమానా విధించారు.ఈ కేసులో మరో ఇద్దరు నిందితులపై నాన్ బెయిలబుల్ వారంట్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఈ కేసులో పోలీసుల తరుపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.సత్యం వాదనలు వినిపించగా, 1వ పట్టణ పోలీసు స్టేషన్ కోర్టు ఎఎస్ఐపి.శ్రీనివాసరావు, సి.ఎం.ఎస్. కానిస్టేబులు కే.త్రినాథ రావు సాక్ష్యులను సకాలంలో హాజరపర్చి నిందితుడికి శిక్ష పడే విధంగా వ్యహరించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ తెలిపారు.ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడే విధంగా వ్యవహరించిన పోలీసు అధికారులని, సిబ్బందిని మరియు ఎపిపి గారిని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ అభినందించారు.

## క్యూ ఆర్ కోడ్ తో అక్రమమద్యానికి అడ్డుకట్ట : ఎక్సైజ్ సీఐ

**విశాలాంధ్ర-చీపురుపల్లి:** ప్రభుత్వం నూతన పాలసీ ప్రకారం అమలు జరుపుతున్న సురక్ష యాప్ ద్వారా అక్రమమద్యానికి అడ్డుకట్ట పెడుతున్నామని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చక్రవర్తి శుక్రవారం నాడు వివరించారు. చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో మద్యం షాపుల యజమానులకు సిబ్బందికి సురక్ష సద్వినియోగం పైన అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పాలసీ ప్రకారం చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గల 19 షాపులలో ఎక్కడైనా అక్రమ మద్యాన్ని అమ్మ చూపితే సురక్ష యాప్ ద్వారా వినియోగదారులు గుర్తించగలరని ఆయన వివరించారు. సెల్ఫోన్ ద్వారా ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకొని క్యూఆర్ కోడ్ పైన స్కాన్ చేసిన వెంటనే అది అక్రమ మద్యమా.. సక్రమ మద్యమా.. అనేది తేటతెల్లమవు తుందన్నారు. ఇప్పటికే ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో షాపులు వారిగా నిగాలనిపించి నిత్య తనిఖీలను నిర్వహిస్తున్నామన్నారు. ఏ ఒక్క షాపులోనైనా అక్రమ మద్యం అమ్మకాలు జరిపితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## చిల్డ్రన్ హోమ్స్కు ధృవపత్రాల పంపిణీ

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** బాలల సరంక్షణా కేంద్రాలకు జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి శుక్రవారం ధృవప్రతాలను పంపిణీ చేశారు. జిల్లాలోని 3 బాల సదనాలకు, ఒక చిల్డ్రన్ హెూమ్ కి, ఒక శిశుగృహ హెూమ్ కి, 4 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్స్ (ఎన్జీఓ హెూమ్స్)కి ఫైనల్ సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. జిల్లాలోని శిశు సంరక్షణ సంస్థలపై పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడానికి, జిల్లా స్థాయి తనిఖీ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం- 2015, సవరణ నిబంధనలు- 2022 ప్రకారం ఏర్పాటుచేయబడింది. కమిటీ ప్రతి మూడు నెలల కోసారి జిల్లాలోని అన్ని శిశు సంరక్షణ సంస్థలను తనిఖీ చేసి, ఫార్మ్-46 లో తమ నివేదికలను జిల్లా కలెక్టర్ వారికి సమర్పిస్తుంది. జిల్లా కలెక్టర్ వారు వార్షిక నివేదికను రాష్ట్ర స్థాయి మహిళా శిశు సంక్షేమ శాఖకు సిఫార్సు చేయడం జరిగింది. మొత్తం 32 సంస్థలకు ఫైనల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ ను, మహిళాభివృద్ధి శిశుసంక్షేమశాఖ డైరెక్టర్ మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. విమలరాణి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్. హిమబిందు, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.హెచ్ లక్ష్మి, ప్రొటెక్షన్ ఆఫీసర్ వై.నాగరాజు, ప్రొటెక్షన్ ఆఫీసర్ నాన్ ఇన్స్టిట్యూషనల్ కేర్ బి. రామకోటి, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషనల్ సూపరింటెండెంట్స్, శిశుగృహ మేనేజర్ త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛను హరించడం రాజ్యాంగ విరుద్ధం..

**విశాలాంధ్ర-చీపురుపల్లి:** పత్రికా స్వేచ్ఛను హరించడం రాజ్యాంగ విరుద్ధమని చీపురుపల్లిలో గల పలువురు జర్నలిస్ట్ లు అన్నారు. ఇటీవల కర్నూల్ లో జరిగిన సంఘటన పైన పత్రికల్లో వచ్చిన కథనాలకు మూలాలను తెలియజేయాలంటూ అధికారులు పత్రికా ప్రతినిధుల పైన ఒత్తిడి తీసుకువచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ సందర్భంగా చీపురువల్లి లో గల విలేకరులు ఆందోళన వ్యక్తం చేశారు. చీపురుపల్లి మండలంలోని గరివిడి మేరక ముడి దాం , గుర్ల తదితర మండలాల పాత్రికేయులు శు క్రవారం నాడు చీపురుపల్లి మూడు రోడ్ల కూడలిలో నిరసన కార్యక్రమాన్ని వ్యక్తంచేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కూడా కాలరాస్తూ అధికార పార్టీ నాయకులు పాత్రికేయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం చీపురుపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి, గరివిడి, గుర్ల మేరకముడుదాం, మండలాల పాత్రికేయులు సమైక్యంగా పాల్గొన్నారు.. ప్రజాస్వామ్యం కోసం పాటుపడుతున్న పత్రికల పైన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వానికి తమ నివేదికను అందజేయాలని ఈ సందర్భంగా పత్రిక ప్రతినిధులు డిమాండ్ చేశారు.

## సబ్ జైల్, వన్ స్టాప్ సెంటర్,జువైనల్ జస్టిస్ బోర్డ్ ను తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఏ కృష్ణ ప్రసాద్ శుక్రవారం విజయనగరం సబ్ జైలును ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కారాగారంలో ఉన్న ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించినారు. వీరికి పలుచట్టాలపై అవగాహన కల్పించారు.ఖైదీల పట్ల సిబ్బంది గాని తోటి ఖైదీలు గాని ఎటువంటి వివక్షత చూపించరాదని సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ను తెలియజేశారు. ఆ విధంగా ఖైదీల పట్ల విపక్షత చూపించిన యెడల కఠినమైన చర్యలు ఉంటాయని, ఆ విషయమై జైలు సూపర్డెంట్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సబ్ జైల్లో కొనసాగుతున్న జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ లను తనిఖీ చేశారు.జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు .జైల్ క్లినిక్లను సందర్శించే న్యాయవాదులు , పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న విధులను గురించి ఆరా తీశారు. జైలులో ఉన్న ఖైదీల వివరాలను ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు ఖైదీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేర ప్రవృత్తిని విడనాడాలని మార్పు పొంది మంచి పౌరులుగా మెలగాలని హితవు పలికారు. సకాలంలో న్యాయ సహాయము అందించడానికి జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్లను ఏర్పాటు చేశామని వాటిని సక్రమంగా కొనసాగించాలని తెలియజేశారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయము అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య కర్తవ్యం అని తెలియజేశారు.రిమాండ్ లో ఉన్న ముద్దాయిలకు ఎవరు న్యాయవాది లేకుండా ఉండకూడదని అట్టివారికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ న్యాయవాదిని ఉచితంగా అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. జైలులో అమలవుతున్న సౌకర్యాలు గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని భోజనశాలను పరిశీలించారు. స్టోర్ రూమ్ సందర్శించి వంట సరుకులను పప్పు దినుసులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ధర్మపురి లో ఉన్న జులై నెల జస్టిస్ బోర్డ్ సందర్శించి అక్కడ ఉన్న ప్యానల్ న్యాయవాదులతో బాల నేరస్తుల పట్ల తీసుకుంటున్నటువంటి కేసులను వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం శక్తి వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించారు ఆ సెంటర్లో నిర్వహిస్తున్నటువంటి కార్యకలాపాలను బాధితులకు ముఖ్యంగా మహిళా బాధితులకు ఏ విధమైన ఆశ్రయాలు కల్పిస్తున్నది వారికి ఏ విధమైన కౌన్సిలింగ్ ఇస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు మహిళల కేటాయించిన షెల్టర్ రూమ్ను తనిఖీ చేశారు వారికి ఇస్తున్న కిట్లను పరిశీలించారు.

## అనుమతులు లేకుండా గుండు విక్రయించవద్దు

### సీఐ దుర్గాప్రసాద్

**విశాలాంధ్ర-భోగాపురం :** దీపావళి పండుగ సందర్భంలో అనుమతి లేకుండా లేదా చట్టవిరుద్ధంగా మందుగుండు సామానులు, ఫైర్ వర్క్స్ (దీపావళి సామానులు) నిల్వ చేయడం, అమ్మడం లేదా రవాణా చేయడం వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని భోగాపురం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె. దుర్గా ప్రసాద్ తెలిపారు.అలాగే, చట్టబద్ధమైన అనుమతులు కలిగిన వ్యాపారులు తమ వద్ద ఉన్న అనుమతి పత్రాలను సంబంధిత అధికారులు ు రెవెన్యూ డివిజనల్ అధికారి లేదా మండల ఎగ్జిక్యూటివ్ అధికారి అడిగినపుడు చూపించవలసి ఉంటుంది.